

# కరీందాదా

డా. యస్. రామచంద్ర

బదిలీ మీద ఆ వూరొచ్చి ఇంటిని వెదికే ప్రయత్నంలో ఓ బంకు దగ్గర ఆగాను. ఓ సిగరెట్ కొని కాలుస్తూ బంకులో కూర్చున్న అవ్వను అడిగా "అవ్వా! ఈ దగ్గర్లో అద్దె కిచ్చే ఇల్లేదైనా దొరుకుతుందా" అని. ఎదురుగా బెంచిమీద కూర్చొని బీడి కాలుస్తూ, సెంట్లు అమ్ముకొనే సాయిబు "ఎంతక్కావాల సార్" అన్నాడు.

"వెయ్యి లేక పదిహేను వందలైనా ఫరవా లేదు" అన్నాను.

"మా యింటికి దగ్గర్లో మొన్ననే ఒకిల్లు ఖాళీ అయింది. సూస్తావా సార్?"

''నీటివసతి వుందా? ఈ వూళ్ళో నీళ్ళతో ప్రాబ్ల మటా!''

ఎవరి యిల్లు కరీం? అవ్వ అడిగింది. ''కోర్టు ఆయనది నానీ''.

''ఓహో! అదా! ఆస్పత్రి నర్స్ వాళ్లదే కదూ, అదే! అదే మెత్తని మనుషులు.''

''కొంచెం ఓపిక చేసుకుని చూపిస్తావా?''

''దాందేముంది సాబ్. రాండి పోదాం''

సాయెబ్‌కు 40-55 ఏళ్ళుంటాయి. నెత్తిన టోపీ, చిన్న గడ్డం, చెవిలో సెంట్ అద్దిన దూది, మనిషి చుట్టూ సెంట్ల వాసన, జుబ్బా, పైజామా, కాళ్ళకు చెప్పులు కూడా లేవు. రెండు మూడు నిమిషాల నడకతో ఆ యిల్లు చేరుకున్నాం.

''మీరిక్కడే వుండండి సాబ్, నేను ఈ సెంట్ల పెట్టె ఇంట్లో పెట్టి వస్తాను''.

''అలాగే వెళ్ళిరా'' సిగరెట్ అయిపోయింది.

''ఇల్లు కాలేజీకి సమీపమే. పిల్లలకు స్కూలు కూడా దగ్గరైతే బాగుండును'' అనుకున్నాను.

''రాండి సాబ్'' అని ముందు నడుస్తూంటే నేను వెనుకగా వెళ్లాను. ఇంటి వాళ్ళనడిగి తాళం తెచ్చాడు. నిన్న మొన్ననే ఖాళీ అయినట్లుంది. పాతవి న్యూస్ పేపర్ల ముక్కలు, పురికొసల తుంటలు, దుమ్ము, బూజు - ఇల్లంతా సంస్కారహీనంగా వుంది. బెడ్ రూములు, అటాచ్డ్ బాత్‌రూములైతే లేవుగాని ఇల్లు మాకు సరిపోతుందనిపించింది.

''దగ్గర్లో స్కూళ్ళు ఏమైనా వున్నాయా?''

''పక్క సందులోనే ఎలిమెంటరీ స్కూల్, హైస్కూలు వుంది సాబ్ మున్సిపాలిటీది''.

''మరి ఇంటి వాళ్ళతో మాట్లాడదామా?''

''మీ యిష్టం సాబ్, రాండి, పోదాం''

ఇంట్లో మగవాళ్ళెవ్వరూ కనపడలేదు. ఓ నడివయస్కురాలు 'కూర్చోండయ్యా!' అని కుర్చీ చూపించింది. నేను కూర్చున్నాను. సాయిబు నిలబడే వున్నాడు. కండిషన్లన్నీ విన్నాను, అనుకూలంగానే వున్నాయి. అడ్వాన్స్ ఇచ్చాను.

''ఎప్పుడు చేరతావయ్యా!'' అడిగింది ఇంటామె.

''అక్కడ ఖాళీ చేసి వారం రోజుల్లో చేరతామమ్మా. ఇల్లు కొంచెం శుభ్రం చేయిస్తారా అమ్మా'' అన్నాను.

''మాకు వీలుకాదయ్యా'' అని ఖచ్చితంగా చెప్పేసింది.

''మీరు రాండి సాబ్! నేను చేయిస్తాను'' అన్నాడు సాయిబు.

క్లీనింగ్‌కు డబ్బివ్వబోయాను, తీసుకోకపోగా నావైపు అదోలా చూశాడు. ఆ చూపులో నాకు అతని ఆత్మీయత, డబ్బుపై వైముఖ్యం - ప్రతిదీ డబ్బుతో కొలుస్తారా అనే భావాలు ప్రస్ఫుటమయ్యాయి. నాకే సిగ్గయింది. అతని ముందు మరుగుజ్జునయ్యాను. అయినా వీళ్ళను నమ్మటానికి లేదు. ఇవాళ ఏభైతో పోయేది రేపు రెండు వందలైనా కావచ్చు. మొహమాటం అడ్డువచ్చి ముందుకు సాగలేకపోయాను.

''మీరు వచ్చేలోగా అన్నీ రెడీ చేస్తానుపో సాబ్'' అన్నాడు.

సరే! ఒకవేళ కూలి, బ్రోకరేజ్ అన్నీ కలిపి ఒకే రోజు ఇవ్వచ్చులే అనుకున్నాను. కరీం మంచివాడు లాగానే వున్నాడు. అతని పుణ్యమా అని సమస్య త్వరగానే పరిష్కారమయ్యింది.

''మీది హాఫీస్ ఏది సార్?'' కరీం అడిగాడు.

''డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తాను.''

''మంచిది సాబ్,అమ్మకు అడిగాననిచెప్పండి.''

వీడ్కోలు చెప్పి బయలుదేరాను. రాత్రంతా అర కొర నిద్ర. ఇల్లు, ఇంటావిడ, బంకు అవ్వ, కరీం - అడ్వాన్స్, స్కూల్స్, కాలేజీ - అన్నీ సుళ్ళు తిరిగాయి. కాలేజీకి వారం రోజులు సెలవుపెట్టి ఫ్యామిలీ తెచ్చుకొనేందుకు బయలుదేరాను.

* * *

లారీ ఇంటి దగ్గరకు రాగానే, ఎప్పటినుంచి కనిపెట్టుకొని వున్నాడో - కరీం - సామాను ఒక్కటొక్కటే ఇంట్లోకి చేర్చాడు. మోయలేని బరువులు మోశాడు. సామాను మొత్తం దింపేటప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయ్యింది. డబ్బివ్వగానే లారీవాడు వెళ్ళిపోయాడు.

లెక్చరర్ సాబ్! మీరేమి [illegible]కపోతే ఒకమాట!

''డబ్బు బేర[illegible]డుతున్నాడు, ఎంతడుగుతాడో, ఏమో! లేబరంతా అంతే, ముందుకు దూసుకువస్తారు. ఆ తర్వాత పేచీ. ఎంతడిగినా యివ్వాలని నిశ్చయించుకున్నాను. అందుకేనేమో! ఈ ఉపోద్ఘాతం'' నా మనసులో అనుకున్నాను.

''అదేంది సాబ్! మనిషికి మనిషి సాయపడటానికి ఖరీదుందా? అల్లా! నాకీ మాత్రం శరీర శక్తినిచ్చాడు, నాకేదైనా అవసరం వస్తే మీరు సాయపడరా! నాకు చదువు లేదు, కానీ శరీరంలో శక్తి వుంది. ఎదుటి మనిషికి సాయపడమని ఖుదా ఆజ్ఞ జారీ అయ్యింది, నేను చేసిన ఈ కొద్దిపాటి సహాయానికి మీరు కీమత్ కట్టి నాకు తక్కువ చేశారు సార్. మాఫ్‌కీజియేగా''

''ఏంలేదు, మాయింటామెతో వంట చేయించాను, ఏ వేళ వస్తారో ఏమో మంచి ఆకలితో వుంటారు. పిల్లలు ఆవురావురంటున్నారు. మీరు కాళ్ళు, ముఖాలు కడుక్కుంటే నేను ఖానా తెస్తాను, అభ్యంతరం లేదు కదా!'' అన్నాడు కరీం.

''దారిలో ఏవో అవీ - యివీ తిన్నాం, ఇప్పుడవన్నీ ఎందుకులే కరీం'' అన్నాను.

''అదేమిటి? అవీ-ఇవీ తింటే కడుపునిండుతుందా! మీరు లోపలికి పదండి - నేను ఖానా తెస్తాను'' అని నా అంగీకారాన్ని తెల్పకముందే కరీం వెళ్ళిపోయాడు.

లోపల ఒక గంగాళం నిండా నీళ్ళు నింపి మూతపెట్టాడు. ఒక మట్టి కాగు నింపి మూతపెట్టి చెంబు అమర్చాడు. కాళ్ళు కడుక్కోగానే ఆకలి తన ప్రతాపాన్ని చూపనారంభించింది. చిటికలో కరీం భోజనం తెచ్చాడు. ఉన్నంతలో అన్నీ రుచిగానే వున్నాయి.

''నువ్వు కూడా కూర్చో కరీం'' అన్నాను.

''తమరు కానీండి సాబ్! అమ్మకు మా వంట కాలు నచ్చాయో! లేదో! బీద కుటుంబం సాబ్ - ఒక టుంటే ఒకటుండదు'' అంటూ మేం ముగించేవరకు నుంచునే వున్నాడు.

మా ఆవిడ విస్తర్లు తీయబోతే కరీం వద్దని తానే అన్నీ తీసి బయట తొట్టిలో పారవేశాడు. పాత్రలు తీసుకుపోవటానికి కరీం లోపలికి రాగానే మా చిన్న పాప అతన్ని కాళ్ళకు చుట్టుకుపోయింది. ''సోజా బేటా! రేపటినుంచి నిన్ను నేనే చూసుకుంటాను'' అని వెళ్ళిపోయాడు.

నేను, పిల్లలు మంచాలు పంచుకుని నడుం వాల్చాం. మా ఆవిడ ఏయే వస్తువులు ఎక్కడెక్కడ అమర్చాలా అని ముందు వంటిల్లు సర్దడం ప్రారంభించింది. రెండు రోజులకు ఎక్కడివక్కడ అమరిపోయాయి. కరీం పాలవాణ్ణి, చాకల్ని, పనిమనిషిని మాట్లాడిపెట్టాడు. రొటీన్ వృత్తిలో పడిపోయాను.

ఓరోజు కరీం మా లాలీని భుజాన ఎక్కించుకుని యింట్లోకి వచ్చాడు. అది 'దాదా!' అని చేతులూపుతూ టాటా చెబుతుంటే కరీంని పిలిచాను.

''చెప్పండి సాబ్!'' అని కరీం గోడకానుకుని నిల్చున్నాడు.

''కరీం! నీ సహాయం మరువలేనిది. ఆత్మీయ బంధువులా అన్నీ అమర్చావు. అన్నం పెట్టావు. ఈ కొత్తచోట నీవు లేకపోతే నేను కొంచెం ఇబ్బంది పడాల్సి వచ్చేది. సరే అవన్నీ అలా వుంచు, నీవు ఇంతదాకా చేసిన సహాయానికి ఏమివ్వాలో నీవే చెప్పు. ఇక్కడి రేట్లు గట్రా నాకు తెలీదు'' అన్నాను. కరీం అవాక్కయ్యాడు.

''అదేంది సాబ్! మనిషికి మనిషి సాయపడటానికి ఖరీదుందా? అల్లా! నాకీ మాత్రం శరీర శక్తినిచ్చాడు, నాకేదైనా అవసరం వస్తే మీరు సాయపడరా! నాకు చదువు లేదు, కానీ శరీరంలో శక్తి వుంది. ఎదుటి మనిషికి సాయపడమని ఖుదా ఆజ్ఞ జారీ అయ్యింది. నేను చేసిన ఈ కొద్దిపాటి సహాయానికి మీరు కీమత్ కట్టి నాకు తక్కువ చేశారు సార్. మాఫ్‌కీజియేగా'' అని చకచకా వెళ్ళిపోయాడు. కరీం ముందు నేను మరోసారి కుదేలయ్యాను.

ప్రభుత్వ సంస్థ విద్యాశాఖలో పనిచేస్తున్నా వృత్తిపరమైన సమస్యలు వుంటాయి. వ్యక్తికీ వ్యక్తికీ మధ్య ఆలోచనల్లో ఆర్థిక సంబంధాల్లో, వృత్తిలో పోటీ, సహోపాధ్యాయులతో, విద్యార్థులతో, ఆఫీసుతో, అధికారులతో సామరస్య ధోరణి - ఇలా మనిషి ఎప్పటికప్పుడు రాజీ ధోరణితో నడుచుకోవాల్సి వుంటుంది. కొందరు కేవలం డబ్బే ముఖ్యమని, ఎప్పుడు ఇంక్రిమెంట్లని, అరియర్సనీ, ప్రమోషనీ, ఎగ్జామినర్‌షిప్ అనీ, డి.ఏ. అనీ, టి.ఏ. అనీ నిరంతరం శూన్యాన్ని ముఖంలో కనబరుస్తూ అసంతృప్త జీవనులుగా బ్రతుకీడుస్తూ వుంటారు. ఫైనల్‌గా వాళ్ళ అసంతృప్తి ఉద్యోగం మీదకు, ఆపై ఆదాయంలేని ఉద్యోగం చేస్తున్నందుకు, కొడుకులు ప్రొఫెషనల్ కోర్సులు చదివి అమెరికా లాంటి సంపన్న దేశాల్లో ఉద్యోగం చేస్తూ పెద్ద కట్నాలు లక్షలాది రూపాయలు జీతం సంపాదించనందుకు పులుస్తూ వుంటారు. ఎవరిని కదిలించినా ఏదో ఒకచోట నిలేసి తమలో కల్లోలం రేపుతున్న సమస్యను అంతను ఇంతచేసి దేనికైనా పెట్టిపుట్టాలే అని వేదాంతంలో పడిపోతారు. ఆత్మీయతలకు, అనురాగాలకు



## సుస్మితా కవిత్వం

సుస్మితాసేన్ కేవలం నటి మాత్రమే కాదు, పెయింటర్, కవయిత్రి, భావుకురాలు, పుస్తకాల పురుగు, సింగిల్ పేరెంట్ - ఇలాంటి లక్షణాలు చాలా వున్నాయి ఆమెలో. పెళ్ళి గిళ్ళి జాన్‌తానహీ అని ఒక పాపను తల్లిలా పెంచుకుంటూ వుంది. బాంద్రాలోని డ్యూప్లెక్స్ పెంట్‌హౌస్ అపార్ట్‌మెంట్ ఆమె కళల నిలయం. తీరిక వేళల్లో పెన్సిల్ తీసుకుని బొమ్మలు వేస్తూ వుంటుంది. ఇంగ్లీష్‌లో కవిత్వం రాస్తుంది. కుప్పలుతెప్పలు పుస్తకాలు చదివిపడేస్తుంది. ఆమెకు నలుపు రంగంటే ఇష్టం. ఆ తరువాత తెలుపు. జీవిత రహస్యమంతా ఈ రెండు రంగుల్లోనే వుందంటుంది. మనం ఎక్కడనుంచి వచ్చామో తెలుసుకుంటే, ఎక్కడికి వెళతామో అర్థమవుతుందని చెబుతుంది ఇదే కవిత్వమేమో!

కృత్రిమ ప్రేమల్ని ముఖానికి పులుముకుని వుంటారు.

పాప పాకడం చాలించి ఒక్కొక్క అడుగు నడవడం నేర్చుకున్నాక వాకిట్లోకి వెళ్ళి దాదాకోసం ఎదురు చూసేది. అమ్మకాలకు పోతూ పాప గౌనుకు కొంత సెంటు పూసి, ఒక ముద్దాడి టాటా చెప్పి వెళ్ళిపోయేవాడు. ఒకరోజు మా యింటావిణ్ణి "కరీంకు ఎంతమంది సంతానం?" అని అడిగాను. "పెద్దది అమ్మాయి, చిన్నవాడు కొడుకు. ఇటీవలే అమ్మాయి పెద్దమనిషయింది. పెళ్ళి ఏర్పాట్లకు చూస్తున్నాడు. చిన్నవాడు సంజీవనగర్ హైస్కూల్లో చదువుతున్నాడట. కరీం భార్య బయటికైతే రాదుగాని మంచి కలుపుగోలు మనిషి. మీకు తెలిదుగాని మన చిన్నమ్మాయి ఎప్పుడూ ఆమె చంకనెక్కి వుంటుంది" అంది.

కరీం తన కష్టసుఖాలు ఎవరికీ చెప్పుకోడు. అతణ్ణి గురించి, అతని జీవన విధానం గురించి యిరుగు పొరుగు వాళ్ళు అంతగా పట్టించుకున్నట్లు కనపడదు. పట్టణ జీవనం అంతే, ఎవరినీ గురించి ఎవ్వరూ ఆలోచించరు. ఎదుటి యింట్లో పీనుగు లేచినా తమకేమి పట్టనట్లు తమ పనుల్లో తాము నిమగ్నమై వుంటారు. మానవీయమైన విలువలకు పట్టణ నాగరికతకు చుక్కెదురేమో అనిపిస్తుంది.

కరీం బిడ్డ పెళ్ళి అయిపోయింది. కరీం బావమరుదులు సహకరించి పెళ్ళి అయిపోయిందనిపించారు. పెళ్ళికి ఆహ్వాన పత్రికలేవీ పంచలేదు కాని పిలుపులతో సరిపెట్టుకున్నారు. మమ్మల్నీ పిలిచారు. మా ఆవిడ "పెళ్ళికూతురుకు ఏదైనా చిన్న నగ చేయిద్దామా" అంటే నేను అంటీ అంటనట్టు నా దారిన పోయాను. ఆమె కూడా ఆ తర్వాత ఆ విషయం నాతో ప్రస్తావించలేదు. పెళ్ళికి పోతే మాతో పలికేవాళ్ళుండరని పోలేకపోయాం. భోజనాల సమయానికి పెద్ద పాత్రతో బిరియాని, పాయసం, దాల్చా అమర్చుకొని తెచ్చి యిచ్చాడు కరీం. నాకు తలతీసినంత పనయింది. కరీం పోబోతుంటే ఆపి లోపలికి వెళ్ళి రెండు వందలు పాపకు చదివించమన్నాను.

కరీం అదోలా చూచి "సార్! ఈరోజు మీతో చదివింపులు తీసుకుంటే మీ బిడ్డల పెళ్ళిళ్ళకు నేనెక్కడుంటానో, తిరిగి నేను చెల్లించగలనో, లేదో. అందుకని చదివింపులు తీసుకోలేదు సార్, మాఫ్‌కీజియేగా" అని చకచకా వెళ్ళిపోయాడు. నేను నిశ్చేష్టుణ్ణయ్యాను. భూమిలోకి కుంగిపోయినంత పనయింది. కరీం మనస్తత్వం నాకు ఇంకా పూర్తిగా అంతుపట్టలేదు. ఎప్పటికప్పుడు అతడు తన వ్యక్తిత్వంతో నన్ను జయించడం నేను అర్థం చేసుకోలేకపోతున్నాను.

మార్చి ఎగ్జామ్స్, ప్రాక్టికల్ ఎగ్జామినర్‌గా దూరంగా పోవలసి వచ్చింది. పదిహేను రోజుల ప్రోగ్రాం. నాకు ఫోన్ సౌకర్యం లేదు. నా ఆర్థిక పరిస్థితులు అటువైపు ఆలోచించనీయలేదు. పరీక్షల పని ముగించుకొని ఇంటికి వచ్చాను. ఈ మధ్యకాలంలో ఇంట్లో కొన్ని సంఘటనలు. చిన్న పాపకు హైఫీవర్, కన్వల్షన్స్, తుపాన్ పట్టి రోడ్లన్నీ బురదమయమైన సందర్భం. హాస్పిటల్ మా యింటికి దూరం. రాత్రి పదింటికి పాపకు ఆ పరిస్థితి. కరీం గొడుగు సహాయంతో పాపను హాస్పిటల్‌కు తీసుకుపోయి రాత్రంతా మేలుకొని సేవచేశాడు. ఆ రాత్రి నేనింట్లో వున్నా ఆ మాత్రం సహాయం నా బిడ్డకు చేసివుండలేనేమో? ఏనాటిదో ఈ అనుబంధం - ఒక్క పలకరింతతో మా మధ్య ఈ బాంధవ్యం అతుక్కుపోయింది. ఎప్పటికప్పుడు కరీంకు నేను ఋణం పెంచుకుంటూ పోతున్నాను. "కరీం లేకపోతే మన బిడ్డ మనకు దక్కేది కాదండి" అని మా ఆవిడ కంటనీరు పెట్టుకుంది. దేవుడిలా వచ్చి నాకు నా బిడ్డను దక్కించాడనుకున్నాను.

అప్పుడే కాలేజీ నుంచి వచ్చి భోంచేసి పడక కుర్చీలో రిలాక్స్ అవుతున్నాను. కరీం పాపను భుజం మీదనుంచి దించి 'భోంచేశారా సార్' అన్నాడు. పాప దాదా టాటా అంటూ వీడ్కోలు చెబుతోంది. కరీం ముఖంలో ఏదో ఆందోళన కనిపిం

చింది. టాటా మళ్ళీ వస్తా బేటా అని పోబోయాడు.

''కరీం, ఆగు. ఏదో ఇబ్బందుల్లో వున్నట్లుంది?'' అన్నాను. కరీం సెంట్లపెట్టె కిందపెట్టి గోడకానుకుని కూర్చొని ''పెద్ద సమస్యేం కాదు సార్. అల్లుడు సౌదీ పోవాలని అంటున్నాడు. వాళ్ళూ నాలాగే సామాన్య గృహస్థులు. ఇక్కడేం వ్యాపారాలు లేవు. అల్లుడు మెకానిక్ పనిలో నాణ్యము తెలిసినవాడు. కొన్నాళ్ళపాటు సౌదీలో పనిచేస్తే అంతో యింతో మిగులుతుంది. కారు, జీపు కూడా తోల్తాడు. సౌదీకి పోవాలంటే మాటలా సార్! పాస్‌పోర్ట్, వీసా మిగిలిన ఖర్చులకు బోలెడు అవుతుంది. నా పరిస్థితి మీకు తెలుసు. అంత మొత్తం నేను ఎట్లా పుట్టించగలను? ఇంట్లో అమ్మా కూతుళ్ళు ఏదో ఒకటి చెయ్యమంటున్నారు'' అన్నాడు.

పెళ్ళితో సమస్యలు తీరతాయనుకుంటాం గానీ కొత్త సమస్యలు తలెత్తడం ఊహించం. నేనేమి మాట్లాడలేకపోయాను. సెంట్ల పెట్టెతో కరీం ఇంటికి వెళ్ళిపోయాడు. పాపకు అన్నం తినిపించి మా ఆవిడ నా దగ్గరకు వచ్చి కూచుంది. నేను రెండు మూడు నిమిషాలలో నిద్రలోకి జారుకున్నట్లున్నాను. పాప నిద్రను డిస్టర్బ్ చేసింది. ''ఏరా ఎక్కడెక్కడ తిరిగావ్'' అన్నాను. దాదా ఇస్ అంది. తన బిడ్డలకైనా అంత ధారాళంగా ఖర్చు చేస్తాడో లేదో కాని పాప కోరింది కొనిపెడతాడు కరీం. ''ఏమండీ! ఒక్కమాట, కరీంకు మనమేదైనా సాయం చేయగలమా! సౌదీలో పనివాళ్ళకు పెద్దపెద్ద జీతాలిస్తారట. అదృష్టంకొద్దీ ఆ పిల్లవాడికి ఏదైనా మంచి ఉద్యోగం దొరికితే మనం చేసిన సాయం తిరిగి తీర్చుకుంటాడు'' అంది. నేనేమి వాగ్దానం చెయ్యలేదు కానీ ఆలోచనలో మాత్రం పడ్డాను. ఆ అబ్బాయి తిరిగి తీర్చకపోతే! అతనికి అక్కడ ఏమైనా జరిగితే కరీంకు తీర్చే స్తోమత లేదు. నా ఆర్థిక పరిస్థితి అంతా చిన్నాభిన్నమవుతుంది! అయినా నా యింట్లో ఏదైనా జరగరానిది జరిగితే! అప్పుడు అంతేగా! ఫోబియా నన్ను చుట్టేసింది. నా భార్యకి మాట ఇవ్వలేకపోయాను. ఈ ఆలోచనతో రెండ్రోజులు మనస్సు కొంత వికలమయ్యింది.

సాయంత్రం ఇంట్లో కూచుని క్లాస్‌కు ప్రిపేర్ అవుతున్నాను. కరీం వచ్చి ''అమ్మా! పుట్టగొడుగులు తెచ్చాను, తింటారుగదా! చెయ్యడం తెలిస్తే చాలా రుచిగా వుంటుంది'' అన్నాడు. ''నాకు చేసేది రాదు కరీమన్నా, ఇదివరకు రెండుసార్లు తిన్నాను''.

''అదేముందమ్మా అంతా మాంసం మాదిరే. సరే! మా యింట్లో చేయిస్తాలే!'' అని వెళ్ళిపోయాడు.

''ఏమిటి ఈ మనిషి! అగ్నిగుండంలా గుండె రగిలిపోతున్నా సముద్రంలా గంభీరంగా వుంటాడు. ఇలాంటి నిబ్బరం ఎంతమందికుంటుంది? కోటీశ్వరులు సైతం ఆటుపోట్లకు గురవుతూ వుంటారు. అన్నిటికీ సమాధానం ఉన్నదాంతో సరిపెట్టుకోవడమేనా? కరీం విషయంలో అతనికి వచ్చిన సమస్య విషయంలో నేనింకా ఓ నిర్ణయానికి రాలేకపోతున్నాను. ఆ పాపకు అత్తమామల నుండి, భర్తనుండి ఏవిధమైన వత్తిడి వస్తుందో, ఏవిధమైన వేధింపులు భరించవలసి వస్తుందో – కరీం ముఖంలో ప్రస్ఫుటమౌతోంది.

సాయంత్రం పుట్టగొడుగుల కూర తెచ్చాడు. ఎంత శ్రద్ధ తీసుకున్నాడో ఏమో! చాలా రుచిగా వండింది. అదే చూపు అదే విధేయత – ఆమె మారు మాట్లాడలేకపోయింది. ఆవ్వాళ ఆదివారం ఇంట్లో పేపర్ తిరగేస్తున్నాను. పాప దాదాకోసం ఎదురు చూస్తోంది. దాని టైంటేబుల్ అది. అలా అలా తిప్పి తీసుకువస్తాడు. అంతకుమునుపురోజు పాప, మరో అమ్మాయి బయటకు వెళ్ళి ఎండకు కరిగిన తారుడబ్బాల వద్ద ఆడుకుంటున్నారు. కాళ్ళతో తొక్కి చేతులతో తుడుచుకోబోయి గౌనుకు ఒంటికి పూసుకొని ఏడుస్తూ వచ్చింది.

నాకు చిరాకు వేసింది. మా ఆవిడను కసురుకున్నాను. బిక్కుబిక్కుమంటూ పాప దూరంగా నిలబడి వెక్కిళ్ళు పెట్టి ఏడ్వడం మొదలుపెట్టింది. పాప ఏడుపు ఎంతదూరం నుంచి విన్నాడో, పరుగుతో వచ్చి సముదాయించి ఇంటికి తీసుకువెళ్ళి కిరసనాయిల్‌తో కడిగి శుభ్రం చేసి ఇంట్లో వదిలాడు. అప్పటికి ఆమెలో బెరుకు తగ్గలేదు. నేనేమంటానో అని దూరంగా నిలబడింది. నేను చేతులు చాస్తేగాని దగ్గరకు రాలేదు.

దాదా వచ్చి ''ఆదివారమని నిమ్మళంగా కూర్చున్నారా సార్'' అని పాపను ఎత్తుకొని ముద్దులాడి ముచ్చట చేశాడు. జేబులో చెయ్యిపెట్టి పాప బీడీలు బయటకు తీసింది. ''అరరే! నాన్నగారికి నా గుట్టును బయటపెట్టావే'' అని తిరిగి జేబులో పెట్టుకున్నాడు.

ఏమిటి ఈ మనిషి! అగ్నిగుండంలా గుండె రగిలిపోతున్నా సముద్రంలా గంభీరంగా వుంటాడు. ఇలాంటి నిబ్బరం ఎంతమందికుంటుంది? కోటీశ్వరులు సైతం ఆటుపోట్లకు గురవుతూ వుంటారు. అన్నిటికీ సమాధానం ఉన్నదాంతో సరిపెట్టుకోవడమేనా?

కరీం నావద్ద ఎప్పుడూ బీడీలు కాల్చి ఎరగడు. ఏమిటి ఇతని మనస్తత్వం. నేను కరీంకు ఏమౌతాను? అతనిపై నాకు పెత్తనమేముంది? నాపట్ల ఎందుకింత విధేయత? నన్ను ఏమిగా భావించాడు? గురువునా? అన్ననా? తండ్రినా? ఈ అనుబంధానికి అర్థమేమిటి? మేం కలుసుకున్న క్షణాలలో ఇంతటి ఆరాధనా భావం నాపట్ల ప్రదర్శించమని ఎవరు చెప్పారు? కరీంను కూర్చోమన్నాను. ''చెప్పండి సార్'' అని గోడకు చతికిలబడ్డాడు. పాప టోపి లాక్కొని తాను పెట్టుకుని కరీంను తొక్కుతూ ఆడుకుంటోంది.

''చూడు కరీం! నీవు అల్లుడికి పాస్‌పోర్ట్, వీసాల సంగతి చూసుకో నేను డబ్బు సర్దుతాను'' అన్నాను. కరీం బిత్తరపోయాడు, నోట మాటరాలేదు.

''అదేమిటి సార్! నూరా వెయ్యా! ఒకవేళ మీరిచ్చినా తీర్చుకొనే మార్గం నాకుండవద్దా! ఏది యెలా జరగాలో అల్లా తెలుస్తాడు'' అన్నాడు.

''అల్లా నన్ను ఈ రూపంలో నీ వద్దకు పంపాడనుకో''

''అనుకోవడానికి నాకు తాహతు చాలవద్దా సార్''

''కాదులే కరీం! నేను మంచిబుద్ధితో ఇస్తున్నాను. ఆ అబ్బాయికి తప్పక ఇది ఉపయోగపడుతుంది. నీవు సంకోచించవద్దు. పైకి ఎగబాకే తీగను తుంచకూడదు. వీలైతే ఎరువు, నీళ్ళు పెట్టి దాని యెదుగుదలకు దోహదం చెయ్యాలి'' అన్నాను.

''ఆలోచిస్తా సార్! అయితే ఏదైనా తాకట్టుపెట్టడానికైనా నా వద్ద ఏమీ లేదు సార్! మిమ్మల్ని చిక్కుల్లో పెట్టి బాధిస్తానేమో!'' అన్నాడు.

''అన్నీ ఆలోచించే నేనీ నిర్ణయానికి వచ్చాను'' అన్నాను.

* * *

ఏమేం ప్రయత్నాలు చేశాడో, అల్లుడ్ని సౌదీకి పంపి కూతుర్ని ఇంట్లోకి తెచ్చుకున్నాడు. పాపను స్కూల్లో వేశాం. సెలవు వస్తే కరీంను వదలదు. ఈమధ్యకాలంలో నాకు బదిలీ అయ్యింది. బదిలీకి సంబంధించిన బాధకంటే పాపను కరీం నుంచి విడిపించడం కష్టం అయ్యింది.

సామాను లారీకెక్కించి ''సార్! అల్లుడు డబ్బు పంపగానే మీకు అందజేస్తాను, ఏమీ అనుకోవద్దు'' అని సెలవు తీసుకున్నాడు. కొత్తచోట కరీంలాంటి ఆత్మీయుడు లేక స్థిరపడటం కొంచెం కష్టం అయ్యింది. పాప 5వ తరగతికి వచ్చింది. సందర్భం వచ్చినప్పుడు కరీంను, అతని సహాయాన్ని జ్ఞాపకం చేసుకుంటూనే వున్నాం.

* * *

ఓరోజు ఇంటికి రమ్మని కాలేజీకి పిలుపు వచ్చింది. ఎంతో అవసరముంటే తప్ప నాకు కాలేజీ వదిలే అలవాటు లేదు. ఇంట్లో కరీం కనిపించాడు. మనిషిలో ఉల్లాసం కనిపించింది. పాపను చూడకుండా వుండలేక వచ్చి వుంటాడనుకున్నాను. కరీం జ్ఞాపకాలు పాప కూడా చాలామటుకు మరిచిపోయింది. మధ్యాహ్నం బలవంతపెడితే కరీం మాతో భోజనానికి కూర్చున్నాడు. భోజనాలయ్యాక పొట్లం విప్పి డబ్బు ఎంచి ఇచ్చిననాటి నుంచి నేటిదాకా వడ్డీ కలిపి లెక్కకట్టి చేతిలో పెట్టాడు. విస్తుపోవడం నావంతు అయ్యింది.

''ఏమిటి ఈ జమ, ఖర్చులు కరీం! ఏమి అమ్మి తెచ్చావీ పైకం?'' అన్నాను.

''లేదు సార్. అల్లునికి మంచి ఉద్యోగం దొరికింది. అప్పు తీర్చమని పంపాడు'' అన్నాడు.

నేనిచ్చిన మొత్తం రెట్టింపు చేసి ఇచ్చాడు. ''నీవు అబద్ధం చెప్పవు, నేనిచ్చిన మొత్తం తప్ప ఒక్కపైసా నీవద్ద నుంచి తీసుకోను. దీనికడ్డం చెబితే పాపమీద ఆన'' అన్నాను. కరీం అంగీకరించలేదు. నేనంతకంటే మొండిగా కూర్చున్నాను. పాప స్కూల్ నుంచి వచ్చింది. టోపీ, గడ్డం కరీంను పట్టియిచ్చాయి. దాదా అంటూ ఒళ్ళో వాలిపోయింది. జేబులోంచి బంగారు చైన్ డాలర్ పాప మెడలో వేసి ముద్దులాడాడు.

''దయపెట్టండి సార్! వస్తాన్సార్'' అని సెలవు తీసుకున్నాడు.

కరీం పట్ల నా ఋణం అలాగే వుండిపోయింది.

★